01 | 16 ఆదివారం ఆగస్టు 2026

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
NEELAGIRI VARTHA TELUGU DAILY

## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

- 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం
- బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు
- సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి,ఆగస్ట్15నీలగిరి వార్త:

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

...మిగతా 2 లో...

# గోల్కొండలో జెండా ఎగరేసిన

## - సిఎం రేవంత్ రెడ్డి...



- కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు
- సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది
- 31 నెలల కృషి ఫలితాలు ఇప్పడిప్పడే కనిపిస్తున్నారు
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం

హైదరాబాద్,ఆగస్ట్15నీలగిరి వార్త:

తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోట లో నిర్వహించిన స్వాతంత్య్ర వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ..





## ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,ఆగస్ట్15(నీలగిరి వార్త:

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

...మిగతా 2 లో...

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

- రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల
- ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్15నీలగిరి వార్త::

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. ...మిగతా 2 లో...





## జగ్గారెడ్డి హనుమంతుడి లాంటి వాడు

### సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

సంగారెడ్డి,ఆగస్ట్15నీలగిరి వార్త:

జగ్గారెడ్డి లాంటి ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టమని సిఎం రేవంత్ అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండే నేత జగ్గారెడ్డి అని ప్రశంసించారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగం ముగించే సమయంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడులాంటి వారని వ్యాఖ్యానించారు. ...మిగతా 2 లో...

## చరిత్ర తెలుసుకుంటేనే ... భవిష్యత్ నిర్మాణం

- టిఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత



హైదరాబాద్,ఆగస్ట్15నీలగిరి వార్త::

చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు.

...మిగతా 2 లో...



# జెండా ఎగరేసిన ప్రధాని మోదీ మన సొంతం

- వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ
- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్15( న్రీలగిరి వార్త:

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని దిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. దిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ...మిగతా 2 లో...



- భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం
- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభిశృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే



న్యూఢిల్లీ,ఆగస్ట్15(నీలగిరి వార్త::

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని్వారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

...మిగతా 2 లో...

# దేవరకొండ భవిత విద్యా కేంద్రం లో డివిజన్ స్థాయి సమావేశం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవితా విద్యా కేంద్రంలో డివిజన్ స్థాయి ఒకరోజు సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు సీసీ ఓలు, ఏ ఆర్ పి లు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ జిల్లా కోఆర్డినేటర్ కత్తుల రవీందర్ హాజరై మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యను అందించడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రశస్త్ యాప్ ను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. యాప్ లోని వీడియోల నుంచి అవగాహన చేసుకుని విద్యార్థులకు స్క్రీనింగ్ చేయాలని తెలిపారు.ఆర్ ఐ డబ్ల్యూ డి యాక్ట్ 2016 ప్రకారం 21 రకాల వైకల్యాలను గుర్తించి ప్రశస్త్ యాప్ లో నమోదు చేయడం తప్పనిసరి అన్నారు. రిసోర్స్ పర్సన్ లో మాట్లాడుతూ టీచర్లు సి డబ్ల్యూ ఎస్ఎన్ పిల్లలను ఎలా గుర్తించాలో వివరించారు .చిన్న వయసులోనే లోపాలను గుర్తించడం వల్ల వైకల్యం నుంచి బయటపడి మంచి భవిష్యత్తును అందుకోగలుగుతారని అన్నారు. విద్యార్థుల్లో వైకల్యం గుర్తించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ఐడి కోఆర్డినేటర్ కత్తుల రవీందర్, డిఆర్పీలు సైదులు, శివరామకృష్ణ, స్పెషల్ ఎడ్యుకేటర్స్ సీఆర్పీలు పాండు నాయక్, వివిధ మండలల ఐ ఈ ఆర్ పి ,లు స్పెషల్ ఎడ్యుకేటర్స్ సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

దేశ స్వాతంత్రం కోసం ఎందరో ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగఫలమే ఈ స్వాతంత్రం అని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు అన్నారు. 80వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరు కాగా వారిని మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్ స్వాగతం పలికి శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఫలాలు పల్లెల నుండి పట్టణాల వరకు నేడు స్వేచ్ఛ వాయువులను ఆస్వాదిస్తున్నామంటే అందుకు ఆనాటి అమరవీరుల త్యాగఫలమేనని పేర్కొన్నారు. భారత స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజా పాలన ఫలాలను ప్రజలకు చేరువ వేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామదుర్గారెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామాల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి రైస్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# లోకసాని మోహన్ రెడ్డి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి తండ్రి లోకసాని మోహన్ రెడ్డి సంవత్సరిక కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకసాని మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మోహన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ లోకసాని మోహన్ రెడ్డి సేవలను స్మరించుకోవడం మన బాధ్యత. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ మా సహకారం, అండదండలు ఉంటాయి. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటు న్నానుఅని అన్నారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని మోహన్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# చింతపల్లి శ్రీ సాయి బాబా సన్నిధిలో పోటెత్తిన భక్తులు

చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి లో గల శ్రీ సాయి సన్నిధి దేవాలయంలో భక్తులు పోటెత్తారు. 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దేవాలయంలో సాయిబాబా కు జాతీయ జెండా వస్త్రధారణను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులు సాయిబాబాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతీయ జెండా వస్త్రాధారణతో అలంకరించిన బాబను తిలకించి దేశభక్తి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆలయ చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అర్చనలు నిర్వహించిన పురోహితులు దేవాలయ విశిష్టతను మనీతమైనటువంటి బాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వాతంత్ర దినోత్సవ రోజున ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.

# ఉత్తమ శానిటరీ ఇన్స్పెక్టర్ గా అవార్డు అందుకున్న శంకర్ గౌడ్

దేవరకొండ నీలగిరి వార్త

80వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నలగొండ కలెక్టరేట్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఎంపీ రఘువీర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ శానిటరీ ఇన్స్పెక్టర్ గా సురిగి శంకర్ గౌడ్ అవార్డును శనివారం అందుకున్నారు. దేవరకొండ మునిసిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ 2026 27 సంవత్సరానికి గాను ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ అవార్డును బహుకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు అవార్డు రావడం పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ , మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లకు కౌన్సిలర్లకు కోఆప్షన్ సభ్యులకు కార్యాలయ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## అవార్డు తన బాధ్యతను మరింత పెంచింది శంకర్ గౌడ్

పట్టణ పారిశుధ్యన్ని మెరుగుపరచడం కోసం తాను పనిచేయడం ఎంతో సంతోషాన్నిస్తుందని తన విధి పట్ల ప్రభుత్వం ప్రజలు ప్రజాప్రతినిధులు గుర్తించి తనకు అవార్డు ఇవ్వడం పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని పారిశుధ్య రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు తాను మరింత శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము దర్శించుకున్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త

చింతపల్లి మండలంలోని పాలం తండా గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము నుబి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానించారు.నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి గుడి గోపురం నిర్మాణం కోసం తమ వంతు సహాయంగా 1,00,116 టఒక లక్ష నూట పదహారు రూపాయలఊరూపాయల విరాళం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ నేనావత్ దశరథ్ ,కొర్ర రమేష్ ,ఉప సర్పంచ్ ఇస్లావత్ రమేష్ , శ్రీశైలం ,చందు, మాజీ ఎంపీటీసీ నేనావత్ గుండియా నాయక్ ,లక్ష్మణ్ ,రాము ,రాజ్, కుమార్ ,బిక్య నాయక్ ,సేవ ,సురేష్ ,లక్ష్మణ్ , శంకర్ బి ఆర్ ఎస్ శాకాలి శేరుపల్లి గ్రామ అధ్యకులు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఉడతల శ్రీనివాస్, తదితరులు పాల్గొనారు.



# పులికుంట్లలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం.





# ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సిద్ధం: ఇన్‌ఛార్జ్ సర్పంచ్ పగిళ్ల విజయలక్ష్మి వెంకటయ్య

. నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 15:

మండల పరిధిలోని పులికుంట్ల గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న ఉచిత మెగా హెల్త్ క్యాంపును అత్యంత వైభవంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ పీఏపల్లి ఆధ్వర్యంలో, మలక్‌పేట యశోద హాస్పిటల్స్ సౌజన్యంతో, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ స్ఫూర్తితో మరియు స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు గ్రామ ఇన్‌ఛార్జ్ సర్పంచ్ పగిళ్ల విజయలక్ష్మి వెంకటయ్య తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం అత్యంత కీలకమని భావించి ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ క్యాంపులో రోగులకు బరువు, బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్, ఈసీజీ, 2డి ఎకో తదితర కీలక పరీక్షలు నిర్వహించారు. గుండె వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ మెడికల్ వైద్యులు మరియు నేత్ర వైద్య నిపుణులు (ఆప్తాల్మాలజీ) పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.పులిగుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలే కాకుండా, చుట్టుపక్కల ఇతర గ్రామాల నుంచి కూడా పెద్దఎత్తున రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని సేవలను సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు ఏ సమస్యలు ఎదురైనా, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, వైద్యం మరియు ఉపాధి రంగాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం తాము ఎల్లప్పుడూ ముందుండి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పగిళ్ల విజయలక్ష్మి వెంకటయ్య స్పష్టం చేశారు.

# దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమం రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి, రెవెన్యూ డివిజనల్ స్థాయిలో ఏ విధంగా నిర్వహిస్తున్నదో ఇప్పుడు మండల స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమం ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించీ పౌరుల ఫిర్యాదుల పరిష్కారం మరింత సులభతరం చేసిందని ఇంచార్జి ఎంపిడిఓ ఆర్ సాగర్ తెలిపారు. మండల స్థాయిలో ప్రజా వాణీ కార్యక్రమం ప్రతి సోమవారం 10గం నుండి 1గం వరకు నిర్వహించబడును. ఇందులో భాగంగా ఈ నెల 17 సోమవారం నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా వాణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 23 శాఖల మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం ప్రజా వాణి కార్యక్రమానికి హాజరు అవుతారు దీని ద్వారా ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం చూపే విధంగా ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగినది. ఈ అవకాశాన్ని దేవరకొండ మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరనైనది.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 15:**

చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల ఆశయాలను నెరవేర్చేలా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చండూరు పట్టణ అభివృద్ధితోపాటు పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పచ్చదనం, మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పరామర్శ

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 15:**

గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన ధనలక్ష్మీ సహకార చేనేత సంఘం సెక్రటరీ దోర్నాల నారాయణ కుమారుడు ప్రశాంత్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని నారాయణ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.ముందుగా ప్రశాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే.. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, దోర్నాల అంజయ్య, కాంగ్రెస్ యూత్ లీడర్ దోర్నాల భరద్వాజ్ తదితరులు ఉన్నారు.



## గట్టుప్పల్ ఎస్సైగా సంపత్

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు:**

గట్టుప్పల్ మండల నూతన ఎస్ఐగా ఎస్. సంపత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు జూదం, అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు చెప్పారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన ఎస్ఐకి పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కాగా, గట్టుప్పల ఎస్ఐగా పనిచేసిన సంజీవరెడ్డి గత నెలలో మునగాల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.




## రాత్రి 10 దాటినా.. జెండా అవనతం కాలేదు!

### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

**చండూరు: నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 15 :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చండూరు మున్సిపల్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం వెలుగుచూసింది. జాతీయ జెండాను సూర్యాస్తమయం లోపే సగౌరవంగా అవనతం చేయాల్సి ఉండగా.. రాత్రి 10 గంటలు దాటినా జెండాను దించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ జెండా నియమావళిని అధికారులు పాటించకపోవడంపై స్థానికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై చూపిన శ్రద్ధ జాతీయ జెండా



విషయంలో కనిపించలేదని వారు మండిపడ్డారు. బాధ్యులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మునగాలమండల కేంద్రంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

### ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త ఆగస్టు 15:**

మునగాల:మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో వాణిజ్య సంస్థల్లో శనివారం జాతీయ జెండాను ఎగురవేసి 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు దీంతో మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వి సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, స్థానిక సీ.ఐ.కార్యాలయంలో సి.ఐ. డి రామకృష్ణారెడ్డి,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై మల్లు సంజీవరెడ్డి, మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో బుంగరాజు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, పి ఎ సి ఎస్ కార్యాలయంలో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మండల సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం కరుణాకర్,హాస్టల్ లో వార్డెన్స్ నీలమ్మ, సలీం, నరేష్, ప్రాథమికఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుశాంక్,పశువైద్యకేంద్రంలో డాక్టర్ భాస్కర్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఓ, సంధ్యారాణి,ఆదర్శపాఠశాలలో ప్రిన్సిపాల్ వీరబాబు,ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ,అంగన్వాడీ కేంద్రాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్.ఐ. ఎన్ రామారావు, ఏఎస్ఐ రత్నం, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఏపీఓ శైలజ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి టి




చంద్రశేఖర్, పిఎసిఎస్ సిబ్బంది, ఉపాధి హామీసిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆయా కార్యాలయాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులుపాల్గొన్నారు...

## నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు10,000/ ఆర్థిక సహాయం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 15**



మునగాల:మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ రూ. 10000/ వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి స్వయంకృషితో చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, తాము పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నల్లపాటి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, పేర్కొన్నారు.మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 15మునగాల:మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ రూ. 10000/ వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి స్వయంకృషితో చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, తాము పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నల్లపాటి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, పేర్కొన్నారు.

## సోగనూరు ఎంపీపిఎస్ స్కూల్లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**ఎమ్మిగనూరు,ఆగస్టు 15 నీలగిరి వార్త**

మ్మిగనూరు మండల పరిధిలో గల సోగనూరు గ్రామంలో ఎస్సీ కాలనీలోని ఎంపీపీఎస్ న్యూ స్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ గ్రామ అధ్యక్షులు కోటేకల్ జగదీష్, ఎస్ఎంసీ చైర్మన్ ఎస్.తిమ్మన్న లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా టీడీపీ గ్రామ అధ్యక్షులు కోటేకల్ జగదీష్, ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. తిమ్మన్న, హెచ్ఎం నాగభూషణం,ఎస్సీ కాలనీ టిడిపి నాయకులు భగవంతు మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటం, మరెందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాల ఫలితంగా నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా భారతదేశంలో గౌరవంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, సర్దార్ వల్లభభాయ్ పటేల్, బాలగంగాధర్ తిలక్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల త్యాగాలను వారు గుర్తు చేసుకున్నారు.



దేశభక్తి,జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, హేమలత, టీడీపీ నాయకులు దర్గయ్య, మనోహర్, ఎస్సీ కాలనీ వాసులు కమలాకర్, విన్సెంట్, సెబాస్టియన్, ఇసాక్, సుబ్బన్న, మత్తయ్య, యశ్వంత్, రాజ్‌కుమార్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ పిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు స్థానిక ఏబీఎన్ పిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామ్మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అడ్వైసర్ ఎన్.వి. సుబ్బారావు, అవంతి సంస్థ ప్రతినిధులు డి. రామకృష్ణ (జనరల్ మేనేజర్), వి. అమ్మిరాజు (హెచ్.ఆర్ మేనేజర్), వై.వి. కృష్ణారావు, పి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విన్యాసాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి, రన్నరప్‌లుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, పీజీ డైరెక్టర్ సిహెచ్.వి. చలపతిరావు, ఎ. రాణి, వై. రవీంద్ర, మురళి కృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పశివేదలలో ఘనంగా మానవ హక్కుల అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం పశివేదల గ్రామంలోని సీజీఎం చర్చ్ ఆవరణంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో శనివారం మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ మైనార్టీ వింగ్ జనరల్ సెక్రెటరీ బిషప్ కైకరపు జోసఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సదస్సులో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ సురేష్ కుమార్, ఉమెన్ వింగ్ ప్రతినిధి డాక్టర్ ఫిలోమిన లు రిసోర్స్ పర్సన్స్ గా హాజరై ప్రజలకు మానవ హక్కులపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా అవినీతి నిరోధక చట్టం, పోక్సో యాక్ట్, కన్స్యూమర్ ఫోరమ్, బ్యాంకు సంబంధిత లావాదేవీలు, సమాచార హక్కు చట్టం, పోలీస్ స్టేషన్లలో అనుసరించాల్సిన విధానాలు, రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల పరిరక్షణ, వివిధ ఆర్టికల్స్ మరియు సెక్షన్ల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. ప్రసన్నరాజు, క్రిస్టియన్ మైనార్టీ వింగ్ బిషప్ పరిశుద్ధ బాబు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.




# శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి అజయ్ ధరమ్ సింగ్...

**మంత్రాలయం, ఆగస్టు 15 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై కర్నాటక మైనర్ ఇరిగేషన్ మరియు సైన్స్,టెక్నాలజీ మంత్రి డాక్టర్.అజయ్ ధరమ్ సింగ్ శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ముందుగా శ్రీ మఠం అధికారులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరంగ్రామ దేవత మంచాలను దర్శించుకున్నారు.శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆయనకు ఫలమంత్రాక్ష, శ్రీ రాఘవేంద్ర స్వామి మెమొంటో ఇచ్చి ఆశీర్వదించారు.



# మాంటిస్సోరీ హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు.

## ఉన్నత లక్ష్యాలే విద్యార్థుల విజయానికి సోపానం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**




తాళ్లపూడి,ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట్నిస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తాళ్లపూడిలోని మాంటిస్సోరీ హైస్కూల్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కోట్నిస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని, ఈ వయసులోనే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. కేవలం చదువు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి సత్ప్రవర్తనా విలువలను అలవర్చుకోవాలని హితవు పలికారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని కనీస నైతిక విలువలతో తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ వి.వి. అనీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కొవ్వూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..







## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి వాతావరణంలో జరిగాయి. పట్టణంలోని వాడవాడలా మువ్వన్నెల త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూ, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను అందరికీ గుర్తు చేసింది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు కలిసికట్టుగా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఐ విశ్వంతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కే. ఆనందరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏవో సుగుణకుమారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కొవ్వూరు మున్సిపల్ పాఠశాల తాసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరిలోనూ దేశభక్తిని ఇనుమడింపజేశాయి.పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కోలాహలంగా సాగాయి. జనసేన కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ టీ.వీ. రామారావు ఆధ్వర్యంలో జెండా వందనం నిర్వహించగా, బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీ. నాగేంద్ర పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు.కేవలం పట్టణానికే పరిమితం కాకుండా, కొవ్వూరు రూరల్ ప్రాంతాల్లోని గ్రామాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ సందడి స్పష్టంగా కనిపించింది. పల్లెల్లోని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాలు ఎగురవేయగా, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మరియు నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరూ దేశ ఐక్యత, సమగ్రత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకున్నారు.

# ధర్మవరంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు –

## ప్రతిభావంతులకు పురస్కారాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం, ధర్మవరం గ్రామంలోని స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . క్రమశిక్షణ, నాణ్యమైన విద్య, నైతిక విలువలు మరియు విద్యార్థుల సమగ్ర వికాసానికి చిరునామాగా నిలిచిన ఈ పాఠశాలలో జరిగిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గ్రామ పెద్దలు ముళ్ళపూడి భాస్కరరావు, ముళ్ళపూడి వెంకటరాజు, ఉప్పులూరి వెంకయ్య, నేరేడుమిల్లి నాగు, పేరిచర్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు మరియు ప్రిన్సిపల్ పద్మ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండాకు వందనం సమర్పించిన అనంతరం జాతీయ గీతాలాపనతో పాఠశాల ప్రాంగణం దేశభక్తి భావాలతో మార్మోగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను, దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. స్వతంత్ర భారత దేశ చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు వివరిస్తూ వారు కొన్ని కీలక అంశాలను తెలియజేశారు. దేశానికి స్వాతంత్ర్యం సులభంగా రాలేదని, ఎంతో మంది వీరుల ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా దేశభక్తిని పెంపొందించుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి దేశ భవిష్యత్తుకు భరోసాగా నిలవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, దేశం పట్ల బాధ్యత, పెద్దల పట్ల గౌరవం ప్రతి ఒక్క విద్యార్థికి ఆభరణాలు కావాలని ఉద్బోధించారు.ఈ వేడుకల సందర్భంగా పాఠశాలలో విద్యాపరంగా విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ పురస్కారాలను అందజేశారు. గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే యూకేజీ నుండి 9వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేలా వారికి ఫీజు రాయితీలను ప్రకటించి, వారి తల్లిదండ్రులను సన్మానించడం విశేషం. ఈ కార్యక్రమం విద్యార్థులలో మరింత చదువుపై పోటీతత్వాన్ని, ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో ఘనంగా సువర్ణ పల్లకి సేవ.

**మంత్రాలయం,ఆగస్టు 15 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనమంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శనివారం రోజున శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం,పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం పీఆర్వో పురాణిక్ అనంత స్వామి,శ్రీ మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తుపాకులగూడెం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తుపాకులగూడెం ప్రభుత్వ పాఠశాలలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు బి. విజయ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు ఘనంగా వందనం సమర్పించారు.ఈ కార్యక్రమానికి బిషప్ విలియమ్స్, నిరుకొండ రమేష్, అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్ తదితరులు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు విద్యార్థులను ఉత్సాహపరుస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వతంత్ర భారతదేశం యొక్క గొప్పతనం మరియు విద్యార్థుల బాధ్యతలపై వారు పలు కీలక అంశాలను తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# టీబీ డ్యాం నది, కాలువ దిగువ రైతులకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలి

## ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

మంత్రాలయం, ఆగస్టు 15 నీలగిరి వార్త

మంత్రాలయం:తుంగభద్ర డ్యాం నది,దిగువ కాలువ పరిధి లో ఉన్న రైతులకు తాగు, సాగు నీటిని అవసరమైన స్థాయి లో విడుదల చేసి ఆదుకోవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2023లో వైఎస్సార్సీపీ హయాంలో టీబీ డ్యాం నందు 84 టీఎంసీలు ఉన్నప్పుడు కూడా ఖరీఫ్ పంటలకు అవసరమైన స్థాయి లో నీరు అందించడం జరిగింది.కానీ కూటమి ప్రభుత్వం హయాంలో ఇప్పటికి వరకు డ్యాం లో 89 టీఎంసీలు నీరు ఉన్నప్పటికి రైతులకు నీరు విడుదల చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు..రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇప్పటికి నివేదిక ద్వారా నీటిని విడుదల చేయాలని కోరింది లేదు.ఇంత వరకు ఐఏబీ(ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్) సమావేశం నిర్వహించ లేదు.దీనికి తోడు ఈ నెలాఖరు లో శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు వారం రోజుల తో పాటు కౌతాళం మండలం ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం లో శ్రావణ మాసం ఉత్సవాలు కూడా జరగుతున్నాయి. ప్రస్తుతం డ్యాం నుంచి వదిలిన నీరు ఏపీ సరిహద్దు లకు కూడా చేరే అవకాశం లేదన్నారు.దీంతో మంత్రాలయం వద్ద భక్తుల స్నానాలకు కూడా నీరు లేకుండా పూర్తి స్థాయిలో ఎండిపోయింది. ఇప్పటికైన అధికారులు, కూటమి ప్రభుత్వం సకాలంలో స్పందించి దిగువన రైతు లకు కాలువ, నది ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో నియోజకవర్గ రైతు లతో కలిసి టీబీ డ్యాం వద్దకు చేరుకుని నిరసన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న.

### జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండలోని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా సాకారం అవుతున్నాయని తెలిపారు. రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో వరంగల్ రూపురేఖలు మరింతగా వ ా ం ్ బ ో త ా ు న ్ న ా య ా ు ని పేర్కొన్నారు..అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అర్హులైన పేదలకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపడుతున్నామని, ఇందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో జరిగిన అవకతవకలకు తావులేకుండా నిజమైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అలాగే మామునూరు విమానాశ్రయం వరంగల్ ప్రజల చిరకాల కల అని, అది 2028లో సాకారం కానుందని ఎంపీ తెలిపారు. అదేవిధంగా కోచ్ ఫ్యాక్టరీ, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, మెగా టెక్స్‌టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధిపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, జిల్లాకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందడుగు వేసి కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం కృషి చేస్తున్నారని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలము కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు.వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఎంపీ తెలిపారు. దాదాపు రూ.6,500 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజల చిరకాల కల అయిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని కడియం కావ్య పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడంతో పాటు వరంగల్‌లో 24 అంతస్తులతో అత్యాధునిక



మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఆస్పత్రి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు.విద్యా రంగంలోనూ ప్రభుత్వం విస్తృతంగా మార్పులు తీసుకొస్తోందని ఎంపీ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంతో పాటు గృహప్రవేశాలు జరిగాయని, ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తూ పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.వరంగల్ అభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులు మంజూరు చేయడంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సహకరిస్తున్నారని ఎంపీ డా.కడియం కావ్య అభినందించారు. భవిష్యత్తులోనూ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు చేయకుండా విమర్శలకే పరిమితమవుతున్నాయని అన్నారు. ప్రజలు కళ్లారా జరుగుతున్న అభివృద్ధిని గమనించి, పనితీరును బట్టి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ , అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్సై

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి:ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలను ఆస్వాదిస్తున్నామని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక తాళ్లపూడి పోలీస్ స్టేషన్ వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యమన్నారు. దేశ స్వాతంత్ర్యం కేవలం ఒక చారిత్రక సంఘటన కాదని, అది అనేక మంది త్యాగధనుల ఆశయాల సాకారమని కొనియాడారు.నేటి యువత, విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజ పట్ల బాధ్యతను కలిగి ఉంటూ, ఒక మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సైనికులా కష్టపడి పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో. వరంగల్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో.
వరంగల్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ లోని శివనగర్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు, ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వరంగల్ జిల్లా నాయకులు కొయ్యడ ప్రభాకర్ కరాటే ప్రభాకర్ జాతీయ జెండా ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు. అలాగే జాతీయ పతాకానికి మహనీయులకి వందనం చేస్తూ జిల్లా సీనియర్ నాయకులు గోళ్ళ రాజేంద్రప్రసాద్, గడ్డం రాకేష్,మేరుగు శివకోటి యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు స్వేచ్ఛ,స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తితో జనసేన పార్టీ, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజాసేవయే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని తెలిపారు.అలాగే అక్కడికి విచ్చేసిన ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లూరి అనుదీప్,ఎలబోయిన డేవిడ్,అన్సర్,మిలాన్, వీరమహిళ



నాయకురాలు పబ్బు సునీత గౌడ్, ఆకులపల్లి లహరి,రామోజు రమ,రాజేందర్,ఖ. శివ,దీ.అనిల్, దీ సుమన్, చీ.రవీందర్, ా.సతీష్,+.సుమన్, ా.గోపి, ూా. శ్రీనివాస్,ు. పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డీఐజీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ డీఐజీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో వరంగల్ పోలీస్ కమిషనర్, జోన్ ఫోర్ డీఐజీ ఎన్.శ్వేత, ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మీఠాయిలను అందజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు బాలస్వామి, సురేష్ కుమార్, హన్మకొండ, క్రైమ్, ట్రాఫిక్ ఏసీపీలు నర్సింగరావు, సదయ్య, సత్యనారాయణ,ఆర్. ఐ సతీష్ తో పాటు కార్యాలయం సూపరింటెండెంట్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పొలం బాటలో జాతీయ భావన: బాణాపురం తండాలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 15.

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం తండాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. నాట్లు వేసే పనిలో నిమగ్నమైన వ్యవసాయ కూలీలు, జాతీయ జెండాను పొలంలో ఎగురవేసి సగర్వంగా వందనం సమర్పించారు. కష్టపడి పనిచేసే చేతులతోనే దేశభక్తిని చాటుతూ, వారు జాతీయ జెండాకు సెల్యూట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రమజీవుల దేశభక్తిని ప్రతిబింబిస్తూ సాగిన ఈ సన్నివేశం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.



# ఎనుగల్లు గ్రామపంచాయతీ ఆవరణలో. తొర్రి లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏనుగల్లు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మూడో వార్డు సభ్యుడు తొర్రి లక్ష్మణ్ యాదవ్ పాల్గొని కొబ్బరికాయ కొట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు, ఉపసర్పంచ్ కానిగంటి విజయకుమార్, సభ్యులు నాగెల్లి యాకయ్య--స్వరూప, మాసాని పూలమ్మ--కుమారస్వామి, రావుల రాధిక--లింగస్వామి, కానిగంటి సృజన--సంతోష్, నల్లపు రంజిత్తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా తొర్రి లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఏనుగల్లు గ్రామ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రెహానా సుల్తానాకు అవార్డు

ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 15:

ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన రెహనా సుల్తానా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెహనా సుల్తానాను అభినందించారు. ఆమె విద్యారంగంలో అందిస్తున్న సేవలను నాయకులు ప్రశంసించారు.



# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో.

## 26వ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించిన వరంగల్ ఈస్ట్ నియోజకవర్గం, 26వ డివిజన్ గిర్మాజిపేటలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ పోలపాక,ఎస్ ఎఫ్ ,అర్జున్, అన్వేష్ , అనిల్ ,భాస్కర్, పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాము యాదవ్ ,విజయ్ కుమార్ గౌడ్ , రాజశేఖర్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బాచి, దేవనూరి రాజేష్, డివిజన్ యూత్ కాంగ్రెస్ కృష్ణ, సాగర్, ప్రేమ,తదితరులు పాల్గొన్నారని కొరివి పరమేష్ ఈ సందర్భంగా తెలిపారు



# ముదిగొండ పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 15:**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముదిగొండ పోలీస్ స్టేషన్లో సీఐ మురళి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలని, ప్రజల భద్రత కోసం బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖిలా వరంగల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఖిలా వరంగల్ ఖుషీ మహల్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్,డి ఎఫ్ ఓ నిఖిత, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజలు,విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తొలుత మంత్రి సురేఖ ఎగురవేసి,పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గేయాలాపన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.అనంతరం పోలీసు పరేడ్ను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదిక సందేశము ప్రజలకు వివరించారు.తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి కొండా సురేఖ తిలకించారు.అనంతరం స్వాతంత్ర్య సమర యోధుల ను మంత్రి సురేఖ జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు కలిసి పూల మాలలు, శాలువాల తో సన్మానించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల డబుల్ బెడ్ రూంలు అడగగా అడిగిన వెంటనే మంత్రి వారికీ హామీ ఇచ్చారు అందుకు ప్రాంగణం అంతా కరతాళ ధ్వనులతో మారుమ్రోగాయి.. కార్యక్రమం లో జిల్లా లోని ఉత్తమ అధికారులు,ఉద్యోగస్తులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించడమైనదిఅనంతరం వివిధ శాఖల చే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, తదితరులు మంత్రి తో పాటు సందర్శించడమైనది.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.





# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అమరధామంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.లక్షలాది మంది అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి పథంలో నడిపించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, వారి దేశభక్తి, సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# ఆర్ట్స్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. కళాశాల ఎన్సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని ఆమె స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాలకు ఘనమైన చారిత్రక వారసత్వం ఉందని, త్వరలోనే కళాశాల 100 వసంతాలను పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో ఈ సంస్థ మరింత ఉన్నత స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధన, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

అనంతరం వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులను అందజేసి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, సేవాభావాన్ని పెంపొందించేలా నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ రెహమాన్, సహాయ రిజిస్ట్రార్ శ్రీలత, కళాశాల అధ్యాపకులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేశం కోసం మేము సైతం.

## పంట పొలంలో జాతీయ జెండాను ఎగరవేసిన కూలీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మహబూబాబాద్ మండలం అనంతారం శివారులో అడిదల వీరభద్రం అనే కౌలు రైతు వరి పొలంలో జాతీయ జెండా రెపరెప.జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన కూలీలువర్షాలు కురువాలని కోరుతు కోలాటం వేస్తూ పాటలు పాడిన కూలీలు.అనంతరం స్వీట్లు పంపిణి చేసుకొన్ని ఒక్కరికి ఒక్కరు తినిపించుకున్నా కూలీలు.



# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యాలయంలో .

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

8శీవ స్వాతంత్ర దినోత్సవా పురస్కరించుకుని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ పథకావిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా . దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో ప్రతి సమస్యలు పొందడం జరిగింది భవిష్యత్తులో కూడా ఈ ఐక్యతను చాటుకొని అనేక సేవా కార్యక్రమాలు ఆర్యవైశ్యులకు అండగా నిలవడం చేపట్టాలని ఈ కార్యక్రమాలన్నింటికీ జిల్లాలో ఉండబడే జిల్లా కమిటీ నాయకులు రాష్ట్ర నాయకత్వం సహాయ సహకారాలతో ఆర్యవైశ్య సహకారంతో ముందుకెళ్లడం జరుగుతుంది భవిష్యత్తులో కూడా ఈ సహకారం నిరంతరం కొనసాగించాలని గాంధీ గారి స్ఫూర్తి తోటి మనం కూడా ముందుకు నడవాలని మరి ఆశయ సాధన ను ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షుడు వంగేటి అశోక్ కుమార్ ,గార్లపాటి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఓలం సదాశివుడు, చిరునోముల కృష్ణమూర్తి, అల్లాడి భద్రయ్య, సోమా అశోక్, వీరేందర్,క చిన్నల సురేష్, ఐత మురళి, కళావతి ఆర్గనైజర్ సెక్రెటరీ సుప్రియ, సంపూర్ణ, యాద రజిత. డాక్టర్ శ్వేత,సోమ అనసూయ, యాద రవికుమార్, ఆంజనేయులు, అనంతుల వేణు, రమేష్, సంతోష్, వినయ్, సుమన్, రఘు మూర్తి తో పాటు 50 . మంది పాల్గొన్నారు



# మహనీయుల చిత్రపటాలకు పూలదండలు సమర్పించి నివాళి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా పరిధి లోని హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని టౌన్ హాల్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కమిషనర్ టి.వెంకన్న జెండా ను ఎగురవేశారు.అంతకు ముందు పబ్లిక్ గార్డెన్ కు చేరుకున్న కమిషనర్ స్థానికం గా ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పణ తో పాటు డా బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కూడా పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఇంచార్జి సి హెచ్ ఓ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఈ ఈలు రవి కుమార్ సంజయ్ కుమార్ డిప్యూటీ ఇంజనీర్ లు సారంగం సతీష్ రోజా రాణి సూపరింటెండెంట్ బాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న.

## జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసు బలగాల గౌరవ వందనం, పరేడ్ను ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తిలకించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.అనంతరం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పథకాల వివరాలను వారు పరిశీలించారు.ఈ వేడుకల్లో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వరంగల్ లక్ష్మీపురం ప్రధాన కూరగాయల మార్కెట్లో.

## వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్లో శనివారం ఘనంగా స్వతంత్ర వేడుకల నిర్వహించారు వేడుకల్లో మార్కెట్ హోల్సేల్ వ్యాపారస్తులు, రిటైల్ వ్యాపారస్తులు చిల్లర వ్యాపారస్తులు,హమాలీలు, వినియోగదారులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.



# రంగసాయిపేట శ్రీ సాయి నగర్ కాలనీలో.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రాంతంలోని శ్రీ సాయి నగర్ కాలనీలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీ సొసైటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రజలు పాల్గొని జండా ఆవిష్కరణ సందర్భంగా జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు.




# వరంగల్ గ్రేటర్ మున్సిపల్ పరిధిలోని.

## హన్మకొండ, వరంగల్ జిల్లాల బీజేపీ ముఖ్య నేతల కీలక భేటీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్‌లలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన 24 గంటల మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు హనుమకొండ, వరంగల్ జిల్లాల ముఖ్య నాయకులు ప్రకటించారు.వరంగల్ శివనగర్‌లోని గంట రవికుమార్ స్వగృహంలో శనివారం హనుమకొండ, వరంగల్ జిల్లాల ముఖ్య నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ భేటీలో 66వ డివిజన్లల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.స్థానిక సమస్యలపై మున్సిపల్ అధికారులు, పాలకులు నిర్లక్ష్య వైఖరిని వీడాలని, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న 24 గంటల భారీ ఎత్తున ధర్నా నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు.



# స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా.

## జాతీయ జెండా ను ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. మహనీయులు కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, వరంగల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహూద్ పాష, శ్రీపాద సతీష్ , రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పేదరికాన్ని జయించాలి.

## వరంగల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు మీర్జా ఇనాయత్ (అక్తర్).

## ఉర్సు గుట్ట కరీమాబాద్ గవర్నమెంట్ హైస్కూల్‌లో.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఉర్సుగుట్ట కరీమాబాద్ గవర్నమెంట్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు మీర్జా ఇనాయత్ (అక్తర్) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.2025--26 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సీ స్కూల్ టాపర్లుగా నిలిచిన సీహెచ్. భరత్ కుమార్, చందనశ్రీ, పి. నాగచైతన్య, ఆర్. అక్షయ, ఎం. కీర్తన, రక్షిత, సాత్విక అంజు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహ బహుమతులు అందిస్తూ ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు సాధించిన ప్రతిభ పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పేదరికాన్ని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యనే ప్రధాన ఆయుధంగా మలచుకోవాలని మీర్జా ఇనాయత్ (అక్తర్) పిలుపునిచ్చారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించే ప్రతి విద్యార్థికి తన వంతు ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. ముఖ్యంగా 2026--27 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్మీడియట్ స్థాయి ఫీజులను తాను కడతానని ప్రోత్సహిస్తూ హామీ ఇచ్చారు. జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచే విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామని ఈ విషయంలో తాను మాట తప్పనని ప్రకటించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెంపొందించేందుకు ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని జ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 40 వ డివిజన్ నాయకులు వంగరి సురేష్, పాల కుమారస్వామి, తోట సతీష్, మహేష్, తేలు సంపత్, తోటరాజు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం కొంగ శ్రీనివాస్‌తో,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ జయప్రకాష్,ఉపాధ్యాయులు పుట్ట రమేష్, జంగిలి రాజమౌళి, అశోక్ పోగు, బాలగంగాధర తిలక్, నరసయ్య, కరంచంద్, రవీందర్, విశ్వప్రసాద్, మురళీకృష్ణ, గౌస్, పి ఇటి చిలువేరు అనిల్, శైలజ, అనూష, మమత తదితరులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డుల నిర్వహణలో ఉన్న లోపాలను అధిగమించేందుకు ప్రభుత్వం ఆహార భద్రత వ్యవస్థను ఆధునీకరించి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు.గతంలో రేషన్ కార్డుల ద్వారా వేలు ముద్రలు పడకుండా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, అలాంటి సమస్యను అధిగమించుటకు స్మార్ట్ రేషన్ కార్డును రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రాష్ట్ర వ్యాప్తం పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. 'రేషన్ మొబైల్' అప్లికేషన్ ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పూర్తి పారదర్శకత ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల కుటుంబం మాత్రమే కార్డును స్వైప్ చేసే విధంగా వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది అని, ఆన్‌లైన్ ద్వారా రేషన్ అందుతున్న తీరును ట్రాక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 29,772 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు అందులో లబ్దిదారులు 93825 ఉన్నారన్నారు.జిల్లాలో మొత్తం 296929 రేషన్ కార్డులు ఉండగా, సుమారు 9 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. సంధ్యారాణి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, వరంగల్ ఆర్డీఓ సుమ, నర్సంపేట, ఆర్డీఓ ఉమారాణి , రాష్ట్ర మేడ కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య, డీఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, సంబంధిత తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత మండలాల తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మోహన్ నాయక్, అన్ని మండలాల నుండి అధ్యక్షులు రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి.







## బల్దియా ప్రత్యేక అధికారి/ హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.

## బల్దియా ప్రధాన కార్యాలయంలో జెండాను ఎగురవేసిన స్పెషల్ ఆఫీసర్.

## ఉత్తమ సేవలు అందించిన అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత.

## హన్మకొండ,వరంగల్ జిల్లా ల పరిధి నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన బల్దియా అధికారులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని బల్దియా ప్రత్యేక అధికారి/ హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రా యపడ్డారు.

శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రత్యేక అధికారి హోదా లో ముఖ్య అతిథిగా హాజరై కమిషనర్ టి.వెంకన్న తో కలసి జాతీయ జెండా ను ఎగురవేసి, వందనం సమర్పించి జాతీయ గీతం, జాతీయ గేయం తో పాటు రాష్ట్ర అవతరణ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రత్యేకాధికారి/ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తిని మన జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో జిడబ్ల్యూ ఎంసీ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.స్వాతంత్ర్యం మనకు అందించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకుని.. పరిశుభ్రమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు సిబ్బందికి ప్రత్యేకాధికారి,కమిషనర్ లు సంయుక్తం గా ప్రశంసా పత్రాలను అందజేశారు. హన్మకొండ జిల్లా తరపున జీ డబ్ల్యూ ఎం సి పరిధి కి సంబంధించి అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, డిప్యూటీ ఇంజనీర్ రోజా రాణి శానిటరీ ఇన్స్పెక్టర్ సి హెచ్ రాజు లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు స్వీకరించారు.వరంగల్ జిల్లా తరపున జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీనివాస్ ఉత్తమ ఉద్యోగి గా ఎంపికై మంత్రి సురేఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా,సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడి ,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,అకౌంట్స్ అధికారి శివ లింగం డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సి హెచ్ ఓ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య బిర్రు శ్రీనివాస్ సెక్రటరీ అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో శనివారం రోజున 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉదయం కామారెడ్డి జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయంలో అధ్యక్షులు పున్న రాజేశ్వర్ మన జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాజరైన వందమందికి పైగా సభ్యుల ఉద్దేశించి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మనమందరము దేశం కొరకు పాటుపడాలని, సమయానుకూలంగా మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలని తెలియజేశారు. తర్వాత సమావేశం ఏర్పరిచి, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల మరియు పాటల పోటీలలో గెలుపొందిన వారికి అధ్యక్షులు పున్న రాజేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ఎం.రాజన్న బహుమతులు అందజేశారు. అంతేగాకుండా వివిధ రంగాల్లో సేవలు చేసిన వారికి మరియు 80 సంవత్సరములు పైబడిన వారికి మరియు బహుమతుల దాతలకు పి.జీవన్ రిటైర్డ్ ఏడీఈ మరియు యోగ అంజయ్య ను ప్రత్యేకంగా సన్మానించి ధన్యవాదములు తెలియజేయడమైనది. చివరగా జైహింద్ గౌడ్ వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, ఉపాధ్యక్షులు డాక్టర్ పివి. నరసింహాశీ, సి.సత్యనారాయణ, కోశాధికారి జైహింద్ గౌడ్, ఉప కార్యదర్శులు ఆంధ్ర బ్యాంక్ విశ్వనాథం, జి.రాజారెడ్డి, టి.రామ్ కిషన్, ఎం.మోహన్ రెడ్డి, సిహెచ్.రాజేశ్వర్ రెడ్డి, పి. పురుషోత్తం మరియు కార్యవర్గ సభ్యులు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని ధర్మశాల ఎదురుగా గల జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అమర వీరుల త్యాగాలు స్మరిస్తూ త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు దినేష్ కుమార్ మాట్లాడుతూ నేటి తరానికి అండగా నిలబడడమే అసలైన స్వరాజ్యం స్వేచ్ఛ అని సమ సమాజ నిర్మాణం కోసం జనసేవలో మన గుండె చప్పుడు ఎపుడు లయ తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జజారి దినేష్, నక్క మల్లేష్, కంచర్ల నర్స గౌడ్, శ్రీకాంత్, పాముల సంతోష్ , కోల శరత్, సంఘీ రవి, ఆశయాల స్వామి, మల్లయ్యాల ప్రభాకర్, ఇస్మాయిల్, రాజశేఖర్, వీర మహిళ దత్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇంటిలో భారీ చోరీ కేసు ఛేదన







**నిందితుడు అరెస్ట్**

**16 తులాల బంగారు ఆభరణాలు, రూ. 50,000 నగదు స్వాధీనం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర ఫిర్యాదురాలు మామిండ్ల లావణ్య, భర్త సురేష్ కుమార్, వ:42 సం, విద్యుత్ నగర్ కాలనీ, దేవునిపల్లి నివాసి. తేదీ 7.8.2026 ఉదయం 8:30 గంటలకు ఇంటికి తాళం వేసి తన తల్లి ఇంటికి వెళ్లి, మరునాడు 8.8.2026 ఉదయం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు గొళ్ళెం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా ఉండటంతో పాటు బీరువా తాళం కూడా పగులగొట్టి ఉంది. పరిశీలించగా సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు, నగదు కూడా చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దేవునిపల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించడమైనది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో, కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, సీసీఎస్ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అనుమానాస్పద నిందితుడి కదలికలను గుర్తించారు. మధుర నగర్ ఏరియా లో దేవునిపల్లి పోలీసు వారి పెట్రోలింగ్ వెహికల్ చూసి నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా దేవునిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కేసు వివరాలలోకి వెళ్తే: నిందితుడు వడ్ల శ్రీనివాస్, వయస్సు 40 సం, దేవునిపల్లి, కామారెడ్డి నివాసి. తన అప్పులు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుఉద్దేశంతో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడించాడు. తేదీ 07/08/2026న తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, అదే రోజు రాత్రి పాత ఇంటి వద్ద ఉన్న ఇనుప రాడ్ తీసుకుని వెళ్లి, ఇంటి పక్కనున్న ఖాళీ స్థలం ద్వారా కాంపౌండ్ వాల్ ఎక్కి ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలిపాడు. అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరువా తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.90,000 నగదు అపహరించినట్లు విచరణలో తెలిసింది. స్వాధీనపు వివరములు 1- బంగారు నల్లపూసల త్రాడు, 2- బంగారు చైన్లు, 7- బంగారు ఉంగరాలు, 1- జత కమ్మల బుట్టలు, 3-జతల కమ్మలు, 2- గోల్డ్ బిస్కెట్లు, 4 గోల్డ్ బిస్కెట్ చిన్న ముక్కలు, 1- మొబైల్ ఫోన్ మరియు 50,000 నగదు. వారం రోజులలోనే చోరీ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాలు, నగదు తదితర వస్తువులను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, దేవునిపల్లి ఎస్.ఐ రంజిత్, సీసీఎస్ ఎస్ఐ మహేష్‌తో పాటు సిబ్బంది రాజేందర్, రవి, శ్రీనివాస్, లక్ష్మీకాంత్, దేవునపల్లి సిబ్బంది రవికిరన్, రవి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 21వ డివిజన్లో ఘనంగా 8శీ వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 21వ డివిజన్ ఎల్బీనగర్ లోని పద్మశాలి సేవ సంఘం ట్రస్ట్ భవనంలో ఈరోజు ఉదయం 10 గంటలకు ట్రస్ట్ అధ్యక్షులు సుంకనపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోరంట్ల రాజు, బైరి మురళీకృష్ణ, కార్యదర్శి గోషికొండ సుధాకర్, సంస్కృతిక కార్యదర్శి ఆకేన వెంకటేశ్వర్లు, కోశాధికారి స్వర్గం దశరథం, సభ్యులు గాదే ప్రభాకర్, బైరి సారంగపాణి, బింగి మహేష్, చింతకింది వేణు, మార్గం శ్రీనివాస్, పిట్టల కోటేశ్వర్, చిలుపూరి మల్లేశం, ఏకాంతం, పైడి పాల్గొన్నారు.



## దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలి**

**కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జడ్పీ కార్యాలయాలలో ఘనంగా వేడుకలు**

**జాతీయ జెండాను అవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు15:**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమష్టి కృషి చేయాలని, ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ జాతీయ జెండాకు ఘనంగా వందనం చేశారు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం (ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసం) వద్ద, అలాగే తిలక్ రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని సందీప్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. అదేవిధంగా నిజాంసాగర్ చౌరస్తాలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ కార్యాలయంలో, పీఏసీఎస్ కార్యాలయం వద్ద కూడా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ తదితర మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుతూ ప్రతి పౌరుడు తన బాధ్యతను నిర్వర్తించాలని, యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# అశోక్ నగర్ కోదండ రామాలయం లో శ్రీ సీతమ్మ తల్లికి సారె సమర్పణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



శనివారం స్థానిక అశోక్ నగర్ శ్రీ కోదండ రామాలయంలో శ్రావణ మసోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం జానకి రామ గ్రూపు ఆధ్యాత్మ అశోక్ నగర్ పురస్కరించుకొమి చైర్మన్ బెజ్జంకి. రవీంద్రాచారి, కమిటీ బృందం ఆలయ అర్చక స్వామి ఎస్పీ. శ్రీనివాసా చార్యస్వామి వారి ఆధ్వర్యంలో భక్తులు మహిళల మధ్య లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లకి ఉత్సవ మూర్థులకి విశ్వక్షేన ఆరాధన, పుణ్యహావాచనం, సీతరామ పంచామృత అభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, మహిళలచె కుంకుమ పూజలు సీతమ్మ వారికి వడిబియ్యం, సారె సమర్పణ చేసారు 108 ముత్తయిదువులకి వాయినం అందించారు, మహిళామణులు ఒకరినొకరు బొట్టు పెట్టుకొని శ్రావణ మాసం శనివారం పూజల్లో ఆధ్యాత్మిక వాతావరణం పండుగ వాతావరణం లో తరించారు, కార్యనిర్వాహకులు గుండా మధులిక భాస్కర్, నాయిని సులోచనా కృష్ణ రెడ్డి పాల్గొని కార్యక్రమం దిగ్విజయం ఐనది శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం వెంశెట్టి రామాదేవి శ్రీనివాస్, దాస్యం రూపావతి చేసినారు, అన్నప్రసాధముతో కార్యక్రమం పరిపూర్ణ మైనది.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు









## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ ౘ అభివృద్ధి సలహాదారులు వి. హనుమంతరావు

## ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగారాష్ట్ర వి. హనుమంతరావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. . ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. పాఠశాలల న్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి వి. హనుమంతరావు ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ మదన్ మోహన్ రావు, జిల్లా గ్రంథాలయ శాఖ మధ్య చంద్రకాంత్ రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి,డి ఆర్ వో పాండు. ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పతాకావిష్కరణ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 15:

80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ది ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం ఆ సంఘం అధ్యక్షుడు కిషన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులతోపాటు ఖమ్మం గ్రానైట్ క్వారీ లారీ యజమానుల సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం గ్రానైట్ యూనియన్ కి సేవలందిస్తున్న గౌరవ సలహాదారు నరేందర్ గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటేశ్వర్లు సెక్రటరీ జానీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భద్రం జాయింట్ సెక్రటరీ నరసరావు జాయింట్ సెక్రెటరీ టు హనుమంతు. ఈసీ మెంబర్ వెంకటేష్ రమేష్ రఘు మూర్తి మరియు క్వారీ లారీ యూనియన్ అధ్యక్షుడు బండారి మధు వైస్ ప్రెసిడెంట్ కుంట శీను సెక్రటరీ చింతల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయం హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ కు ఉత్తమ అవార్డులు.

మంత్రాలయం, ఆగస్టు 15 నీలగిరి వార్త

మంత్రాలయం:80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రాలయం పోలీస్ స్టేషన్ కు చెందిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రాఘవేంద్ర, కానిస్టేబుల్ విజయ్ ప్రసాద్ బాబు లకు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు.విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు, నిబద్ధత, ప్రజా భద్రతకు వారు అందించిన సహకారాన్ని గుర్తించి ఈ అవార్డులను ప్రకటించారు.రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ చేతుల మీదుగా ఇద్దరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విధి నిర్వహణలో చూపిన అంకితభావానికి ఇది నిదర్శనమని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజా సేవ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఇద్దరినీ ప్రత్యేకంగా అభినందించి, ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.ఒకే పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు కానిస్టేబుళ్లు రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కావడం మంత్రాలయం పోలీస్ శాఖకు గౌరవమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న.





## జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజ్ .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండలోని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా సాకారం అవుతున్నాయని తెలిపారు. రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో వరంగల్ రూపురేఖలు మరింతగా మారబోతున్నాయని పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అర్హులైన పేదలకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపడుతున్నామని, ఇందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో జరిగిన అవకతవకలకు తావులేకుండా నిజమైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అలాగే మామునూరు విమానాశ్రయం వరంగల్ ప్రజల చిరకాల కల అని, అది 2028లో సాకారం కానుందని ఎంపీ తెలిపారు. అదేవిధంగా కోచ్ ఫ్యాక్టరీ, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, మెగా టెక్స్‌టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధిపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, జిల్లాకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందడుగు వేసి కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం కృషి చేస్తున్నారని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలము కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఎంపీ తెలిపారు. దాదాపు రూ.6,500 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజల చిరకాల కల అయిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని కడియం కావ్య పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడంతో పాటు వరంగల్‌లో 24 అంతస్తులతో అత్యాధునిక మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఆస్పత్రి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు.విద్యా రంగంలోనూ ప్రభుత్వం విస్తృతంగా మార్పులు తీసుకొస్తోందని ఎంపీ ెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంతో పాటు గృహప్రవేశాలు జరిగాయని, ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తూ పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.వరంగల్ అభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులు మంజూరు చేయడంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సహకరిస్తున్నారని ఎంపీ డా.కడియం కావ్య అభినందించారు. భవిష్యత్తులోనూ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తలిపారు.ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు చేయకుండా విమర్శలకే పరిమితమవుతున్నాయని అన్నారు. ప్రజలు కళ్లారా జరుగుతున్న అభివృద్ధిని గమనించి, పనితీరును బట్టి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ , అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్ మామిడి లో ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## గ్రామ సర్పంచ్ చిట్టెపు నర్మద మల్లారెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఏక్ మామిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆగస్టు 15. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్టపు నర్మదా మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించే జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీవాణి పురుషోత్తం చారి, మాజీ ఎంపీటీసీ మర్పల్లి దేవయ్య, గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్దలు నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మియాపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలోజాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వి.జగదీశ్వర్ గౌడ్ ..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించేలా మియాపూర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్ మెయిన్ రోడ్డు టాకీ టౌన్ కూడలి వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీ.పి.సి.సి. జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈసందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించిన ప్రత్యేక ఫ్లెక్స్ఈ వేడుకల్లో యలమంచి ఉదయ్ కిరణ్ ఫ్లెక్స్ టీమ్ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సృజనాత్మక ఫ్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ కి అందజేస్తున్నట్టుగా రూపొందించిన వినూత్నమైన ఫ్లెక్స్ సందర్శకులు, స్థానిక ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సమానత్వం, సామాజిక న్యాయం, దేశభక్తి భావనలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ప్రదర్శనపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రత్యేకంగా చాటిచెప్పేలా ఈ సృజనాత్మక ఆలోచన నిలిచింది.ఈకార్యక్రమంలో ఆలపాటి



శివాజీ, బాబ్జీ, కావూరి ప్రసాద్, యాదగిరి, గౌస్, గిరి, రవీందర్ రెడ్డి, రాంచందర్, రవి కుమార్, నరేందర్ మన్నె, విజయ్, రాజన్, గణేష్, అమరేందర్, రాంబాబు, నాని, నాయుడు, శ్రీరామ్, కామినేని వాసు, రామకృష్ణ, నవీన్, కార్తీక్, సుబ్బు, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, రాధాకృష్ణ, నాగసాయి, శివ, రాజేష్, సతీష్ రెడ్డి, తాహిర్, సందీప్, గోపి, సాయి, గురువులు, రాహుల్, శ్రీనివాసు, వెంకటేశ్వర రావు, సీనియర్ సిటిజన్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, యువ నాయకులు, జి హెచ్ ఎం సి సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి యువనేత గౌతమ్ జన్మదిన వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ కి చెందిన బిజెపి యువ నాయకులు గౌతమ్ జన్మదిన సందర్భంగా బిజెపి పార్టీ శ్రేణులతో కలసి బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ రవికుమార్ యాదవ్ నివాసం కి వెళ్లి వారి ఆశీస్సులను అందుకున్నారు. రవికుమార్ యాదవ్ గౌతమ్ ను శాలువా తో సత్కరించి బర్త్ డే కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం యాదవ్, వినోద్, మియాపూర్ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శని వారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్‌పేట్‌లో జాతీయ జెండాను రవికుమార్ యాదవ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నవాబుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నవాబు పెట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి జెండాకు వందనం చేశారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ మన దేశానికి ఆగస్టు 15 1947 భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన రోజు దాదాపు రెండు దశాబ్దాల బ్రిటిష్ పాలన ముగింపు పలికి భారతదేశ స్వాతంత్రాన్ని సాధించుకుంది ఎన్నో ఉద్యమాలు పోరాటాలు త్యాగాలు జైలు శిక్షలు ప్రాణ త్యాగాలు అనంతరం దేశానికి స్వేచ్ఛ లభించింది అని మండల అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య పాల్గొని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను పురస్కరించుకున్నారు దేశ స్వాతంత్ర కోసం మహనీయులు చేసిన పోరాటాలు త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు 8వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఇక కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తలారి శేఖర్ కాంగ్రెస్ మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రభావతి కుమ్మరిగూడ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ కరణం రఘు సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి లక్ష్మణ్ మహేందర్ రెడ్డి సంగమేశ్ మంజుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. పీఏసీ చైర్మన్ గాంధీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని హైదర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ హబీబ్ భాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ అర్కెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యంలభించిందన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదర్ నగర్ స్టాచు వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఎగరవేసిన వేసిన అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులు ఒకప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని 200 సంవత్సరాలు వ్యాపారం చేసుకునే అనం తరం పరాయి వలస పాలనను పార దోలి 1947 ఆగస్టు 15న భార తదేశం స్వయంపాలనను సాధించు కుందని తెలిపారు.నిస్వార్థ పోరాట స్ఫూర్తి, దార్శనిక నాయకత్వం,త్యాగంతో కూడిన ప్రజల భాగస్వామ్యమే దేశానికి స్వాతం త్ర్యాన్ని అందించాయని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు, కె.పి సీనియర్ నాయకులు మునిరుద్దీన్,శ్రీరామ్నగర్ అధ్యక్షులు చాంద్ పాషా ,సత్యనారాయణబ్రహ్మయ్య,యాదుల్,ఫసియుద్దీన్, పోతుల రాజేందర్,చాట్లరవి, షేక్ హబీబ్ బాయ్ మన్సూర్ అలీ,షరీఫ్ బాయ్,హమీద్భాయ్,మాణిక్యం,షకీల్,సాదీక్ బాయ్,అశోక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేట్ మండలంలోని సాంస్కృతి స్కూల్లో అంగరంగ వైభవంగా

**80 స్వాతంత్ర వేడుక దినోత్సవాలు జరుపుకున్న స్కూల్ యజమాన్యం**

**చిన్నారుల వేషధారణతో ఎంతో ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల కేంద్రంలోని సంస్కృతి స్కూల్లో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చిన్నారులు ఎంతో సంప్రదాయ దుస్తులతో స్కూల్లో ఆటపాటలతో ఆనందంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పండగ వాతావరణం లో జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఏఎంసీ చైర్మన్ కరణం రఘు స్కూల్ కరస్పాండెంట్ జయ కాంత్ రెడ్డి మాట్లాడుతూ 1947లో మన దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయులు ఎంతో గొప్ప వారిని వారు చూపిన ఆశయాలతో దేశంలో జాతీయ జెండాను ఎగురవేసి పండుగలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా. మహాత్మా గాంధీ అహింస మార్గంలో స్వాతంత్ర ఉద్యమాన్ని ముందుకు నడిపించగా భగత్ సింగ్ రాజ్గురు సుఖదేవ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అల్లూరు సీతారామరాజు బీర్సా ముండా వంటి అనేకమంది వీరులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం. పోరాడారు సర్దార్ వల్లభాయ్ పటేల్ జవహర్లాల్ నెహ్రూ బాలగంగాధర్ తిలక్ లాల లజపతిరాయ్ తదితర నాయకులు కూడా స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో. నౌ స్కూల్ డైరెక్టర్ పి జయ కాంత్ రెడ్డి ఎస్ ప్రవీణ్ కుమార్. ఏఎంసీ మాజీ చైర్మన్ కర్ణం రఘు.నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకటరెడ్డి. మేడిపల్లి వెంకటయ్య. తలారి శేఖర్. మేనేపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి. యావపూర్ లక్ష్మణ్. సంగమేశ్వర్ ప్రభావతి మంజుల సంస్కృతి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వర్కర్లు , విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రగతి ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్ , బాలాజీనగర్‌లలో జెండాఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ యువత దేశభక్తి కలిగి భారత దేశ ఔనత్యాన్ని పెంచేలా ముందుకు తీసుకునిపోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ సభ్యులు అట్టేపల్లి పురుషోత్తం, సమ్మెట ప్రసాద్, నాగరాజ్ అడ్వకేట్, హనుమయ్య చౌదరి, చంద్రహాస్, విశాలాక్షి, వాణి, హారతి, చక్రవర్తి, ఖాజా, దయాకర్, సుమన్, వినీత్, రాములు, రాజేంద్ర ప్రసాద్, నాయుడు, శ్రీరాములు, ఎం.డి. ఓమర్ తదితరులు, బాలాజీ నగర్ కాలనీ సభ్యులు ఎ. సంపత్ కుమార్, జి. రాము యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్, సుధీర్ కుమార్, పవన్, చంద్ర పాషా, దివ్యభారతి, రాజ్యలక్ష్మి, జి. రవి తదితరులు పాల్గొన్నారు.అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యుల సౌజన్యం తో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, అరేపాగ దేవేందర్, అజయ్ పటేల్, ప్రశాంత్ పటేల్, ప్రవీణ్ పటేల్, తాడికొండ ప్రదీప్, కదారి రాజు, కోటంగారి శ్రీను, ముద్దాపురం సాయి గౌడ్, శేఖర్ ముదిరాజ్, పల్లపు శ్రీను, మంచికలపాటి నరసింహ, కుంచాల తరుణ్, బోస్తు నవీన్, సంపంగి గణేష్, సంపంగి శివ, మహేష్ ముదిరాజ్, సంపంగి హనుమంతు, పవన్ చక్రవర్తి, సంగనమోని మధు, తన్నేరు శ్రీకాంత్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

శ్రామిక శక్తి అవార్డ్ గ్రహీత టి పి సి సి లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదర్ నగర్ లోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో గల వారి కార్యాలయం వద్ద 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టి పి సి సి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లా సంజీవరెడ్డి, టి పి సి సి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమళ్ళ వీరేందర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ టి పి సి సి లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి లు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మలి మాణిక్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేరుగు శ్రీనివాస్ రావు, మోహన్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ నాగరాజు, 121 డివిజన్ టి పి సి సి లేబర్ సెల్ ప్రెసిడెంట్ ఎసారపు కృష్ణ, 122 డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ పోసాని శ్రీనివాస్ రావు, 123 ఉమ్మడి హైదర్ నగర్ డివిజన్ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ అశోక్ యాదవ్ , 124 డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ రవి లతో జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికులు స్థానిక ప్రజలు ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యం ను సాధించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వక్తలు వారి పోరాట స్ఫూర్తి నీ కొనియాడారు. అలాగే లేబర్ హక్కుల కోసం, వారి సంక్షేమము కోసం టి పి సి సి లేబర్ సెల్ అంకిత భావంతో పని చేస్తుందని దానికి శేరిలింగంపల్లి టిపిసిసి శేరిలింగంపల్లి లేబర్ సెల్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటు లో ఉండి సేవలందిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.





# బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని

జాతీయ జెండా ఎగరవేసిన. బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్

నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన యు రమేష్. ను కలిసి శు భాకాంక్షలు తెలిపిన బిజెపి మండల నాయకులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట మండలం

నవాబుపేట్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం ఎదుట 80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నవాబ్ పేట్ బిజెపి పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మండలంలోని వివిధ కేంద్రాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు నివాళులర్పించడం జరిగింది. తదనంతరం వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమతులైన యు. రమేష్ కుమార్ ను మండల పార్టీ ఆ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో బీజేపీ నవాబ్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రకాంత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గాలయ్య, జగన్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మండల కమిటీ



సభ్యులు మహేందర్, భీమ్ రెడ్డి, నరసింహ చారి, నరసింహులు, రామచంద్రయ్య, రత్నం, పద్మారావు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీహరి శివ, మాణిక్యం, సత్యం, ప్రవీణ్, శ్రీకాంత్, లక్ష్మణ్, పాండు, కరుణాకర్, రాములు, నాగరాజు, దుర్గయ్య, గౌస్, రమేష్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

??

## బీజేపీ జిల్లా అధ్యక్షులు యు. రమేశ కుమార్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ

తాండూరు, ఆగస్టు 15 :

తాండూర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యు. రమేశ్ కుమార్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యు. రమేశ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, దేశ సమగ్రత, సార్వభౌమత్వం, స్వాతంత్ర్య విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీజేపీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రావు, బాలేశ్వర్ గుప్తా, కృష్ణ ముదిరాజ్, నాగారం మల్లేశం, అంతరం లలిత, పటేల్ విజయ్, బంటారం భద్రశ్వర్,రజినికాంత్,కిరణ్,అభిలాష్ పండిత్ సందీప్,రాజు,కృష్ణ,ప్రకాష్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లింగంపల్లి గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర వేడుకల

గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట మండలం

మండల కేంద్రంలోని లింగంపల్లి గ్రామంలో ఆగస్టు 15 పురస్కరించుకొని 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు అదే విధంగా 80 స్వాతంత్ర దినోత్సవాన్ని గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయం స్కూళ్ల దగ్గర ఎంతో ఘనంగా జాతీయ పండుగను జండా ఎగరవేసి చేసుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలు త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా యువత నాయకులు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి. వెంకటలక్ష్మి,¯ ఒండవ వార్డ్ మెంబర్ గౌతమి శంకర్ గౌడ్, కే పాండు, ఏ మానెమ్మ మల్లయ్య, కే పాండు, కె పావని భీమయ్య, జె గోవింద్ రెడ్డి, టి పాండురంగం, యువజన సంఘాలు గ్రామ నాయకులు మాజీ సర్పంచి గ్రామ ప్రజలు తదితరులు భారీ



సంఖ్యలో పాల్గొన్నారు

## నారే గూడాలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గ్రామ సర్పంచ్. ఎల్వర్తి దీపిక దశరథ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట మండల కేంద్రంలోని నారెగూడ గ్రామంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ కల్వర్తి దీపిక దశరథ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు మహనీయులు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలోని భారత దేశ ప్రజలు ముఖ్యంగా యువత నడుచుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చాకలి శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శి శోభ. వార్డు సభ్యులు,, శేఖర్ రెడ్డి, పరమా రెడ్డి, బాలయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, జాంగిర్, గ్రామ పెద్దలు, మహిపాల్ రెడ్డి, నాగిరెడ్డి, రఘునందన్ రెడ్డి, చంద్రారెడ్డి, పరమయ్య, సంజీవులు, శివకుమార్, శంకరయ్య, యువజన సంఘాల అధ్యక్షులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# మైతాఫ్ ఖాన్ గూడ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన

గ్రామ సర్పంచ్ తెలుగు దుర్గయ్య

గ్రామ ఉపసర్పంచ్. రాజశేఖర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబు పెట్ మండల కేంద్రంలోని మైతాఫ్ ఖాన్ కూడా గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో. 80 స్వాతంత్ర వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్. తెలుగు దుర్గయ్య. ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి. మాట్లాడుతూ జాతీయ జెండాను వీరి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జెండాకు వందనం చేసి అనంతరం జాతీయగీతం ఆలపించి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళు లర్పించడం జరిగింది. మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకొని స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తులు ఎందరో ఉన్నారని వారు త్యాగాల గుర్తుగానే ఆగస్టు 15. 1947ను స్వాతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా ఒక పండుగల జరుపుకోవడం భారతదేశానికే గర్వకారణమని వారు. ప్రతి భారతీయ పౌరుడు ఈరోజును చాలా అదృష్టం గా భావించి స్వాతంత్రాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో



గ్రామపంచాయతీ కార్యదర్శి శోభ. యువజన సంఘాల నాయకులు రాజకీయ నాయకులు పెద్దలు విద్యార్థులు ప్రజలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో 80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేసిన

గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల అధ్యక్షులు. కొండల్ యాదవ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

నవాబుపేట మండల కేంద్రంలోని ఎల్లకొండ గ్రామంలో ఆగస్టు 15 80వ. స్వాతంత్ర వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ మాట్లాడుతూ. మనకు స్వాతంత్రం తెచ్చిన మహనీయు లకు ఎంతో రుణపడి ఉండాలని భారతదేశంలో ఈరోజు గర్వంగా తలెత్తుకొని జీవిస్తున్నామంటే మనకు మహనీయులు పెట్టిన భిక్షమని ఆయన తెలిపారు కులమత కులమతాలకు అతీతంగా స్వాతంత్రాన్ని జరుపుకోవడం మన హక్కు అని తెలిపారు స్వాతంత్రాన్ని తీసుకురావడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు అదేవిధంగా భారతదేశంలో మనకు మొట్టమొదటి పండుగ స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు ప్రతి గ్రామాలలో పట్టణాలలో దేశంలోనే స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు స్వాతంత్ర దినోత్సవము అంటే ఏ పార్టీకి సంబంధించింది కాదని అన్ని పార్టీలకు అతీతంగానే మన దేశ రక్షణకు దేశంలో ఎన్నో ప్రాణ త్యాగాలను చేసిన మహానుభావులకు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంటాని రాంచందర్. గ్రామ కార్యదర్శి వెంకటయ్య. వార్డు మెంబర్లు గ్రామ నాయకులు ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి చేత సేవా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉంది







- అన్నమయ్య డీఐపిఆర్ఓ బి.హరినాథ్ నాయక్ హర్షం

నీలగిరి వార్త

కీర్తిశేషులు చెంగమ్మ ఆశీస్సులు, కీర్తిశేషులు బుక్యా చవాలా నాయక్ (రిటైర్డ్ వీడీఓ) క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో వారి ముగ్గురు కుమారులు ప్రభుత్వ సేవల్లో రాణిస్తూ కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. వారి మొదటి కుమారుడు భూక్య మురళీమోహన్ పుత్తూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, రెండవ కుమారుడు బి. త్యాగరాజు తంబళ్లపల్లిలో మండల విద్యాశాఖ అధికారిగా, మూడవ కుమారుడు బి. హరినాథ్ నాయక్ అన్నమయ్య జిల్లాలో సహాయ సమాచార పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా మురళీమోహన్‌కు విజయవాడలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా, త్యాగరాజు, హరినాథ్ నాయక్‌లకు మదనపల్లె బీటీ కళాశాల మైదానంలో రాష్ట్ర మంత్రి, అన్నమయ్య జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందాయి. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు తమ తమ శాఖల్లో ఉత్తమ సేవలకు ఒకే రోజు ప్రశంసా పత్రాలు అందుకోవడం విశేషంగా నిలిచింది. తల్లిదండ్రులు అంది ంచిన విలువలు, క్రమశిక్షణ, సేవాభావానికి ఇది ప్రతిఫలంగా నిలిచింది.